ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న సినీనటి బిజెపి నాయకురాలు ఖుష్బు, ఇతర బిజెపి నేతలు, కార్యకర్తలు

హైదరాబాద్ వార్త

ఆరోగ్య 'యోగ'

-సకలరోగాలు,రుగ్మతలకు పరిష్కారం -నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:
"పంచేంద్రియాం నయనం ప్రధానం" అంటే పంచేద్రియాలలో కళ్లు అతిముఖ్యమైనవని అర్థం. ఒక అవయాన్ని ప్రస్తావించేటప్పుడు చెప్పే సూక్తి ఇది.కానీ మనిషి ఆరోగ్యవంతమైన జీవన గమనానికి అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి. అలా చేయాలంటే సర్వోత్తమమైన మార్గమే యోగా.రోజూ గంటపాటు దీనిని ఆచరించిన వారికి జీవింతంలో ఆరోగ్యయోగం లభిస్తుంది. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

యోగా దినోత్సవ నేపథ్యం...

యోగా ఒకఆరోగ్య ప్రసాదిని అని భారతదేశంలో ఐదువేల ఏళ్లక్రితమే గుర్తించి, ఆసనాలు, సూర్య నమసా ్కరాలను ఆచరించారు. దీని ప్రాధాన్యత గుర్తించిన భారత ప్రభుత్వం. ప్రపంచవ్యాప్తంగా చేయాలనే ఉద్ధేశ్యంతో 2014లో ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదన పెట్టింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో దానికి ఆమోదం లభించింది. జూన్ 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో దీనిని ఆచరిస్తున్నారు. ముఖ్యంగా భారత దేశంలో యోగాకు విస్తృతమైన ఆదరణ ఉంది. దేశవ్యాప్తంగా ఈరోజున అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సిద్ధమవుతున్నాయి.

ఎన్నో ఆసనాలు..

యోగాలో 87లక్షల రకాల ఆసనాలు,ప్రక్రియలు ఉన్నాయని.. కాలక్రమంలో అవి 27రకాలుగా రూపొందాయని యోగా నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పాదహస్తాయనం, వక్రాసనం, త్రికోణ ఆసనం, వృత్తత్రికోణ ఆసనం, భుజంగ

ఆసనం, సెలభ ఆసనం, ధనుర్ ఆసనం, ఉత్తాన పద ఆసనం, పవన యుక్త ఆసనం, చక్రాసనం, సర్వాంద ఆసనం, మత్స్యాసనం, పద్మాసనం, వజ్రపాసనం, ఊస్ట్రాసనం, సంపూర్ణ మత్స్యేంద్ర ఆసనం ఉన్నాయి. ప్రాణాయామం విభాగంలో తపాలభాతి, అనులోమ,విలోమ ప్రాణాయానం, భ్రమరీ ప్రాణాయామం, సీతలీ ప్రాణాయామం, సీతలీ, సీతా ్కరీ, సదాంత, సూర్యభేద యామం ఉన్నాయి. ఇవికాక సూర్యనమస్కారాలు ఉన్నాయి. ఒక్కో ఆసనం ఒక్కో అవయవంలో కదలికలను తెస్తూ మనిషి ఆరోగ్యవంత జీవనానికి దోహదం చేస్తాయి.

రోజుకో గంట...జీవితం ఆరోగ్యపంట

రోజురోజుకూ మనిషి యాంత్రిక జీవనయానంలో పడి ఆనారోగ్యాలకు గురవుతున్నాడు. అతిపిన్న వయస్సులో గుండెపోటు, క్యాన్సర్, షుగర్, ఆస్తమా , జీర్ణకోశ, శ్వాసకోశ, కండరాల నొప్పి, థైరా యిడ్ వంటి రోగాల భారిన పడుతున్నాడు. ప్రతి మనిషి ఓగంట యోగాను ఆచరిస్తే జీవితాంతం ఆరోగ్యంతో జీవించవచ్చని యోగా నిపుణులు చెబుతున్నారు. ఒక్కో రోగానికి ఒక్కో ఆసనం యోగాలో ఉన్నాయని ఈ ఆసనాలు వల్ల పంచేం ద్రియాలు, జీర్ణ, శ్వాస, రక్త ప్రసరణ వ్యవస్థలు అదుపులో ఉంటాయని అంటున్నారు. యోగాతో ఆరోగ్యంతోపాటు మానసిక రుగ్మతలను కూడా అదపులో ఉంచుకునే అవకాశాలు ఉన్నాయని, నిత్యం యోగా సాధనతో మనోనిబ్బరాన్ని నింపుకొని మానసిక ఒత్తిడిని తట్టుకుని, ప్రశాంతంగా ఉండే అవకాశం ఉందని యోగాను ఆచరిస్తున్న వారు వివరిస్తున్నారు.

ఉపాధి"యోగా"

ఇప్పుడు యోగా ఆరోగ్య ప్రధాయినిగానే కాకుండా ఉపాధి యోగం కల్పించే అవకాశంగా మారింది. ప్రపంచంతోపాటు దేశంలో యోగా పట్ల విస్తృత ఆదరణ పెరుగుతన్న నేపథ్యంలో యోగా గురువుల అవసరం ఏర్పడుతోంది. విద్యాసంస్థల్లో బోధన ఒత్తిడిని విద్యార్థులు తట్టుకునేందుకు యోగా సాధన చేయించేందుకు ఆయా సంస్థలు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈనేపథ్యంలో యోగా నేర్పించేవారి అవసరం ఏర్పడుతుంది. యోగా సాధన కేంద్రాలను కూడా పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్‌లో సుమారు 200పైగా యోగా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో యోగా నిపుణులకు ఉపాధి అవకాశాలు మెండుగా పెరుగుతున్నాయి.అంతేకాకుండా దేశం లోని పలు యూనివర్సిటీలు యోగా కోర్సును ప్రవేశపెడుతున్నాయి.

ట్రాఫిక్ 'చక్ర'వ్యూహం..

-నడకను తలపిస్తున్న రాకపోకలు
- కిలోమీటర్ ప్రయాణానికి అరగంటకు పైబడే
- ఇలాంటి సమస్యలకు నగర పోలీస్ చెక్
-గూగుల్ సహకారం, డ్రోన్ చర్యలు
- ప్రస్తుతం నగర రోడ్లపై 91లక్షల వాహనాలు

మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్

హైదరాబాద్,జూన్20, ప్రభాతవార్త:
నగర రోడ్లపై వాహనాల రాకపోకలు సాగించాలంటే పెద్ద రిస్కే.ఏ రోడ్డు చూసిన ట్రాఫిక్ జంఝాటాలే.. కిలోమీటర్ ప్రయాణానికి పడరాని పాట్లు పడాల్సిందే..చిక్కుల నుంచి ఎలాగు కూడా బయటపడలేం..పరిష్కారమయ్యేంత వరకు ఏ సమయమైనా సరే వేచిచూడాలి.. అంతే..! ముందుకు వెళ్లలేం..వెనక్కి రాలేని దుస్థితి. అధిక సంఖ్యలో వాహనదారులు ఇలాంటి ట్రాఫిక్ సమస్యలకు భయపడి ఆర్టీసీ బస్సులు, మెట్రో, క్యాబ్, ఆటోలను ఆశ్రయించి ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఆయా వర్గాలు గమ్యాలకు చేరుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యకు సరైన ప్రణాళికతో నగర పోలీస్ యంత్రాంగం చెక్‌పెట్టనుంది. గూగుల్ తో ఒప్పందంతో రూట్‌మ్యాప్‌లతో వాహనాల రద్దీని మళ్లించడం, మరో దారిని చూపిస్తూ పరిష్కారం చేయనున్నారు. ఇక ఎక్కడ కూడా ఆగే ప్రసక్తే లేకుండా రయ్యిరయ్యిమంటూ దూసుకవెళ్లడమే.

కిలోమీటరకు సుమారు అరగంట పైబడే..

నగర పోలీస్ కమిషనరేట్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌లలో ఏ దారి చూసిన వేలాది వాహనాలతో కిక్కిరిసిపోతుంటాయి. ఉదయం, రాత్రి వేళల్లో మరింత దారుణమైన రద్దీ నెలకొంటుంది. ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థుల బైక్, కార్లతో పాటు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, లారీలు, ఇతర వాహనాల రాకపోకలతో భారీగా ట్రాఫిక్‌జాం ఏర్పడుతుంది. ఒక్కోసారి నాలుగైదు కిలోమీటర్ల మేరకు వాహనాల క్యూ ఉంటుంది. కేవలం మధ్యాహ్నం వేళల్లోనే కాస్తా రోడ్డుకు విశ్రాంతి దొరికినట్లు కనబడుతోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, సికింద్రాబాద్, అమీర్‌పేట, కోఠి, అఫ్జల్‌గంజ్, ట్యాంకుబండ్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, ఎల్బీనగర్‌తో పాటు తదితర ప్రధాన రహదారుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్డెక్కాలంటే రిస్క్ చేయక తప్పదు. కేవలం నడిచి నట్లే వాహనాల కదిలికలు ఉండడంతో గంటలత రబడి వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకరిద్దరో వాహనదారులు రాంగ్‌రూట్‌లో వెళ్లడం, అడ్డుగా రావడంలాంటి చిన్నపాటి నిబంధనలు అతిక్రమించడంతో వెనుకనుంచి వచ్చే వందలాది వాహనాలకు బ్రేక్ పడుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగితేనే దీనికి అడ్డుకట్టపడుతోంది.

రోడ్ల ఆక్రమణలతో కొంత సమస్య...

ఆయా ప్రధానరహదారుల్లో స్ట్రీట్ వెండర్స్, చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు లాంటి వాళ్లు రోడ్లపైన్నే వ్యాపారాలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ఆయా బడా షాపింగ్‌మాల్స్, సంస్థల వినియోగదారులు వాహనాలు రోడ్లపైన్నే పార్కింగ్ చేయడం ఒకింత కారణమవుతుంది. అధికారులకు తెలిసిన ఆమ్యామ్యాలతో చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు లేకపోలేదు. అప్పుడప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు హడావిడి చేస్తూ సైలెంట్ అయిపోతారు. ఏళ్లనాటి నుంచి ఇదే జరుగుతుందని పలువురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రోన్..గూగుల్‌తో ట్రాఫిక్ చెక్...

మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నిత్యం రోడ్లపైకి సుమారు 91లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, రోజు సుమారు రెండు వేల వాహనాలు కొత్తగా చేరుతున్నాయని నగర పోలీస్ కమిషనర్ సీవీ. ఆనంద్ అన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య క్రమక్రమంగా పెరిగి మరింత దారుణంగా మారుతుండడంతో పరిష్కారానికి సరైన ప్రణాళికలు రూపొందించారన్నారు. ఈ మేరకు శుక్రవారం 'ట్రాఫిక్ సమస్యలు..పరిష్కార మార్గాలు' అంశంపైకమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ట్రాఫిక్ సమస్యపై అమలు చేసిన 'ఆపరేషన్ రోప్'తో మెరుగైన ఫలితాలు వచ్చాయని, మరింత బలోపేతం చేసి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అయితే గతేడాది సుమారు 18కిలోమీటర్ల వేగం ఉండేదని, ప్రస్తుతం 25వరకు చేరడం పోలీసులతో సాధ్యమైంది. అదేవిధంగా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ, గూగూల్ సహకారంతో మ్యాప్, టెక్నికల్ అంశాలతో ట్రాఫిక్ సులువు అవుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ సిబ్బంది తక్కువగా ఉండడంతో కార్పొరేట్ సామాజిక సేవలో ట్రాఫిక్ మార్షల్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సిగ్నలింగ్‌లో 80శాతం ఆటోమెటిక్ మోడ్‌లోనే ఉండడంతో వాహనాలు ఎక్కడ ఆగే ప్రసక్తే లేకుండా ఉందని చెప్పారు. రానున్న వర్షాకాలంలో హైడ్రా, జీహెచ్ఎంసీతో కలిసి చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్, రాహుల్ హెడ్గే, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు విద్య, వైద్యం అందేలా ప్రభుత్వం కృషి

-మంత్రి పొన్నంప్రభాకర్
-చింతల్‌బస్తీలోని పిహెచ్ఎసి, యునానీ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీ
-విధులకు గైర్హాజరైన ఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:
పేదలకు విద్య వైద్యం కచ్చితంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యునాని ఆస్పత్రులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌తో పాటు మెడికల్ స్టోర్‌లో మందుల నిల్వ, క్యాడర్ స్ట్రెంత్, డాక్టర్ల పనితీరుపై పబ్లిక్ హెల్త్ నర్స్ శకుంతలను అడిగితెలుసుకున్నారు. వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. విధులకు గైర్హాజరైన ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎంలకు ఫోన్ చేసి ఎక్కడున్నారు ఏ వీధిలో వైద్య సేవలు అందిస్తున్నారు ఆఇంటి యజమానితో వారితో మాట్లాడించాలని ఏఎన్ఎంలను సూచించగా వారు సత్వరమే స్పందించి ఇంటి యజమానితో మంత్రి మాట్లాడించారు. మంత్రి వారితో మాట్లాడుతూ వైద్య సేవలు సరిగా అందిస్తున్నారా, మందులు ఇస్తున్నారా, ఏఎన్ఎంలు సరిగా విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. వైద్యశాలకు వచ్చే రోగులకు చికిత్స అనంతరం మెడిసిన్ అందించాలని అలాగే గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు లకు కచ్చితంగా వైద్యం అందించాలని సూచించారు. ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని నియమించడం జరుగుతుందని అన్నారు. ఓపీ వార్డులో ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు కొరత లేకుండా చూడాలని అలాగే వైద్య అధికారులు, ఏఎన్ఎం లు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది, ప్రశంసనీయమైనదని పేదలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.జిల్లాలో ప్రతివారం పాఠశాలలు, ఆస్పత్రులు, హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని సానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సూపర్వైజర్ శకుంతల, కార్పొరేటర్ విజయ రెడ్డి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలి

-ఇంట్లో,ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- నగర ప్రజలకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పిలుపు

హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త:
డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రత పాటించాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ నగర వాసులకు పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం ముషీరాబాద్ సర్కిల్ గాంధీ నగర్, అరుంధతి కాలనీ, కవాడిగూడ పాఠశాల, ఇందిరా పార్కు లను సందర్శించారు.ఈ సందర్భంగా కర్ణన్ మాట్లాడుతూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వ్యాధికి గురికాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఇంట్లో, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లలు దోమల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కవాడిగూడ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు విద్యార్థులకు కమిషనర్ వివరించారు.అనంతరం కమిషనర్ ఇందిరా పార్కు ను సందర్శించారు. అక్కడ వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాకర్స్ సమస్యలను పరిష్కరించాలని యు.బి.డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ సందర్శకుల వసతుల కోసం కొన్ని సూచనలు చేశారు. ఓపెన్ జిన్ వద్ద గుల్మొహర్ ట్రీ తొలగించాలన్నారు. గ్రీన్ వెస్ట్ రోజు వారీగా తొలగించాలని, పార్కు లోని అన్ని ఫౌంటెన్ లను రన్ చేయాలన్నారు. కుక్కలను పార్కు లోనికి రాని వ్వొద్దన్నారు. ఐరన్ స్క్రాప్ ను వెంటనే తొలగించాలని, బట్టర్ ఫ్లై పార్కును

పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి కర్ణన్, అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, జోనల్ కమిషనర్ రవికిరణ్ తదితరులు

అభివృద్ధి చేసి పబ్లిక్ కోసం సిద్ధం చేయాలన్నారు. పార్కు లో పలు ప్రాంతాల్లో వాటర్ లీకేజీ అవుతున్న దృష్ట్యా వాటిని ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో మరమ్మత్తులు చేసి లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలని పార్కు మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా నిరోధించాలన్నారు. పని చేయని ఫౌంటెన్ తొలగించాలని, యోగా షెడ్ వద్ద ఉన్న ప్లాస్టిక్ ఇతర చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్ రామానుజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన

టిటిడి బాలాజీభవన్‌లో జరిగిన శ్రీమహాలక్ష్మి కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సైఫాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని టిటిడి బాలాజీభవన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి నెల 3వ శుక్రవారం జరిగే అమ్మవారికి జరిగే కుంకుమార్చన పరంపరలో భాగంగా నేడే అమ్మవారికి వందలాది మహిళలు శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా కన్నుల పండువలాగా నిర్వహించారు. టిటిడి, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కుంకుమార్చన కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. పూజకు కావాల్సిన సామాగ్రిని టిటిడి, ధర్మప్రచార పరిషత్ ఉచితంగా అందించింది. ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన పూజ నిర్వహించారు. వేద పండితులు, అర్చకుల మంత్రాలు వల్లిస్తుండగా మహిళలు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాద వితరణ జరిగింది. ధర్మప్రచార పరిషత్ సభ్యురాలు నిషిత, ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, రమణ, శ్రీవారి సేవకులు తదితరులు భక్తులకు సేవలు అందించారు.

గవర్నర్‌ను కలిసేందుకు అనుమతి ఇవ్వండి

-రాజ్‌భవన్ ముందు బైటాయించిన మహిళ
-అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు

హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త: గవర్నర్‌ను కలిసేందుకు అనుమతివ్వాలని రాజ్‌భవన్ ఎదుట ఓ మహిళ బైఠాయించింది.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆమెను పంజాగుట్ట పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం ఓమహిళ గవర్నర్‌ను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని రాజ్‌భవన్ ముందు బైఠాయించింది. ముంబయిలోని తన ఇంట్లో సుమారు రూ.24 లక్షలు చోరీకి గురయ్యాయని ఈ చోరీ వ్యవహారంపై ఇక్కడి బొల్లారం పిఎస్‌లో తాను ఫిర్యాదు చేస్తే.. పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే గవర్నర్ అపాయింట్మెంట్ ఇవ్వకుంటే రాజ్ భవన్ ముందే ఆత్మహత్య చేసుకుంటా అంటూ మహిళ బెదిరింపులకు దిగడంతో రాజ్‌భవన్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరకున్న పంజాగుట్ట పోలీస్‌లు స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు



నకిలీ ఐడీ కార్డులతో నలుగురు వ్యక్తుల చొరబాటు

కంటోన్మెంట్,జూన్ 20 ప్రభాతవార్త: ఆర్మీ కళాశాల నకిలీ ఐడీ కార్డులతో సికింద్రాబాద్ ఏటిసి సెంటర్, ఆర్మీ రహస్య ప్రాంతాల్లో నలుగురు వ్యక్తులు చొరబడి ఫొటోలు, విడి యోలు తీసుకోవడం తో ఆర్మీ అధికారులు వారిని అధుపు లోకి తీసుకొని తిరుమలగిరి పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ నాగయ్య తెలిపిన వవిరాల ప్రకారం ఆర్మీ రహ స్య ప్రాంతంలో ఫొటోలు, విడియోలు తీస్తుం డగా అక్కడే విధులు నిర్వహిస్తున్న సెక్యురిటీ అధికారి వారిని ప్రశ్నించ గా సరైన సమాదానంచెప్పలేదు. ఆర్మీ ప్రాంతంలో కీలక సమాచారంపై ఫొటోలు, విడియోలు తీసుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యావి. దీంతో ఎయిర్‌ఫోర్స్ ఇంటలీ జెంట్స్ అధికారులు వారిని పట్టుకొని వివిధ కోణాల్లో విచారించి తిరు మలగిరి పోలీసులకు అప్పగించారు. లెఫ్టినెంట్ కల్నల్ ఫిర్యాదు మేర కు తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో రాఖేశ్ కుమార్, ఆశీష్‌కుమార్, అలియా అప్పి,నగ్మ బా నులను పోలీసులకు అప్పగిం చారు.జాతీయ భత్రదా అంశం కు సంబంధించిన కోణంలో వారిపై 329, 319,340 ఐపిసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భార్య మరణించిందనే బాధతో భర్త ఆత్మహత్య

ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త: రెండు నెలల క్రితం భార్య చనిపోవటంతో డిప్రెషన్‌కు లోనై, భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం జ్యోతి నగర్‌లో నివసించే కే. యాదగిరి (62) సివిల్ సప్లై ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేసి, గత సంవత్సరం డిసెంబర్‌లో రిటైర్ అయ్యారు. రెండు నెలల క్రితం యాదగిరి భార్య మరణించటంతో మానసికంగా కృంగి పో తున్న యాదగిరిని, అతని కుమారుడు దినేష్ తండ్రిని హాస్పటల్‌కు తీసుకువెళ్లి చూపించి, మందులు వాడుతున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాదగిరి సీలింగ్ రాడ్‌కు ఉరి వేసుకున్నారు. ఇది గమనించిన దినేష్ భయంతో పెద్దగా అరవటంతో స్థానికులు వచ్చి, యాదగిరిని క్రిందకు దింపగా అప్పటికే మృతి చెందాడు. తల్లి మరణంతోనే డిప్రెషన్‌కు లోనై తన తండ్రి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని భావిస్తున్నామని దినేష్ పేర్కొన్నాడు. దినేష్ ఇచ్చిన ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు సహకరించాలి : ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

అప్జల్‌గంజ్,జూన్ 20ప్రభాతవార్త:

రాబోయే బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజలు, నిర్వాహకులుశాంతి భద్రతలను కాపాడేం దుకుగాను పోలీసులకు సహకరించాలని కామాటిపురా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ కోరారు.ఈ సందర్భంగా స్వామి వివేకనంద నగర్ మాదిగ అభ్యుధయ సం ఘం అధ్యక్షులు ఎంపి సదానంద్,జాయింట్ సెక్రటరీ మాగి ప్రభా కర్,పి.మహేందర్‌లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా శాలువ కప్పి సన్మానించారు.ఈ సంద ర్భం గా ఇన్‌స్పెక్టర్ రామ కృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతకం గా ప్రజలు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో మాజీ సర్పంచ్ సునీతా అరెస్టు

నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త :

గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సునీతా రాజ్ కుమార్‌ను పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో శుక్రవారం నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. ఆమెపై సర్పంచ్‌గా చేసిన సమయంలో పంచాయతీకి చెందిన రూ.2,02,30, 885ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. డిపిఓ ఫిర్యాదు మేరకు, హైదరాబాద్ గ్రామ పంచాయ తీ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు దుర్వినియోగమైన మొత్తంలో రూ.23,68,618ను తిరిగి చెల్లించినా, పబ్లిక్ సర్వెంట్‌గా ఉంటూ నమ్మకద్రోహం, మోసానికి పాల్పడడం వలన తెలంగాణ లోకాయుక్త ఆదేశాల మేరకు క్రైమ్ నెంబర్ 853/2025లో 409,420 కిం ద క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అధికారుల విచారణలో నివేదికలు, చలాన్లు, బాధితురాలి లిఖిత పత్రాలు వంటి ఆధారాలు లభించాయి. పోలీసులు మా జీ సర్పంచ్ సునీతను అరెస్టు చేసి న్యాస్థానంలో హాజ రుపరిచారు. ఈ కేసులో ఇతురుల పాత్రపై కూడా విచా రణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

మరమ్మతులపై ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వండి

-విద్యుత్ అధికారులకు సిఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశం

హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:

విద్యుత్ మరమ్మతుల సమాచారం వినియోగదారులకు ఒక రోజు ముందుగా ఖచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ అధి కారులను ఆదేశించారు. విద్యుత్ నెట్‌వర్క్ నిర్వహణ, మరమ్మతుల కోసం సరఫరా నిలిపివేస్తున్నట్టు విని యోగదారునికి ముందస్తుగా తప్పనిసరిగా తెలియజే యాలని అలా చేయకపోవడం వల్ల వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నట్లు తన దృష్టికి వచ్చింద న్నారు. శుక్రవారం ఉదయం ఉన్నత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో విద్యుత్ మరమ్మతుల సమాచారం వినియోగదారులకు చెర వేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలంటూ సూచించారు. వర్ష కా లంలో వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడంలో భాగంగా విద్యుత్ మరమ్మతు లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈస మాచారం ఆయా ప్రాంతాల్లోని ప్రతి వినియోగదారుడికి చెర వేసేలా పత్రికా ప్రకటనలు, వినియోగదారుల మొబైల్ ఫోన్లకు రూపంలో సమాచారం అందించాలని సూచించారు. ప్రధానంగా బస్తిలు, కాలనీలలో ఆటో/బై క్ ల ద్వారా సిబ్బంది తో టామ్‌టామ్ (మైక్ లో ప్రకట న) నిర్వహించాలన్నారు. గేటెడ్ కమ్యూనిటీస్, కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యు లతో రూపొందించిన ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల్లో సైతం మరమ్మతుల సమాచారాన్ని షేర్ చేయాలని సూ చించారు. చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీ ర్లు తమ తమ పరిధిలో నిర్వహిస్తున్న మరమ్మతు పనుల షెడ్యూల్ ను పరిశీలించడంతో పాటు తనిఖీ చే యాలన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా స్వీయ భద్రతా చర్యలు పాటించేలా చూడాలి. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తి చేయాలని, షెడ్యూల్ సమయ పాలనను తూచా తప్పకుండ పాటించాలన్నారు.

కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ధర్నా

చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ అనుబంధ ఐఐటి బాసర హౌజ్‌కీ పింగ్ కార్మికులు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వ హించిన నిరసన వ్యక్తం చేశారు. బిఎంఎస్ ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యులు కె.వి.రాధాకృష్ణ, రాష్ట్ర బిఎంఎస్ వర్కింగ్ కమిటీ సభ్యులు వెంకటేశం, ఎ.శంక ర్, మైగ్రేట్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు రంగారావు, హైదరాబాద్ నగర బిఎంఎస్ అధ్యక్షుడు టి.కృష్ణ, బిఎంఎస్ సీనియర్ నాయకులు సామా బాలరెడ్డి, బాస ర ఐఐటి సంఘం ప్రతినిధులు అజయ్, రాములు పాల్గొన్నారు. కె.వి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్ 11న కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో కార్మికులు, కాంట్రాక్ట్, ఐఐటి అధికారుల సమక్షంలో చర్చల ఫలితంగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలు గడుస్తున్నా పరిష్కారం కాకపోవడంతో చివరగా నిరసన తెలపడం జరిగింద న్నారు. నాలుగు సంవత్సరాలుగా పెరిగిన జీతాలు

ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ధర్నా నిర్వహించిన దృశ్యం

ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని, రెండు నెలల కింద చర్చల అనంతరం హామీ ఇచ్చిన విధంగా వెంటనే అమ లు చేయాలని, అలాగే డైలీ లేబర్ 25 మందికి అదిలాబాద్ జిల్లా కలెక్టర్ జారీ చేసిన విధంగా జీవో 71 ప్రకారం ఇస్తామని చెప్పి నేటికి అంగీకరించలేదని, వెం టనే అమలు చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్‌కు సంబం ధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పే స్లిప్పులను నాలుగు సంవత్సరాలవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాల ను కార్మిక శాఖ ఉన్నతాధికారులకు అందించారు.

గొందళి సమాజ్ సంఘంను బిసి జాబితాలో చేర్చండి

-బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు వినతి పత్రం అందజేసిన ఏక్‌నాథ్ దున్గే

కెపిహెచ్బి కాలనీ, జూన్ 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే వారి సంఘం సభ్యులు గొందలి సంఘం కళాకారులతో ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకం గా కలిసి చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను గొందళి సమాజ్ సంఘంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం పడుతున్న ఇబ్బందులను బీసీ కమిషన్ ముందు గొందళి సంఘం కళాకారులతో వివరంగా ఆటపాటలతో చూపించిన గొందళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాద్ దున్గే ఇప్పుడిప్పుడే తమ పిల్లలుపై చదువులు చదువుతున్నారని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చడం వల్ల వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు, కులం సంఘం, భవనా లు తదితర సర్టిఫికెట్లు ప్రభుత్వ నుండి అందుతాయని రాష్ట్ర ప్రభుత్వం తమ విన్నపమును దృష్టిలో పెట్టుకొని తమ కులమును బీసీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వా నికి విన్నవించారు. బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు, తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబో సుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాల న్నారు. ఇందుకు స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమజ్ సంఘం సభ్యులు, కళాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన తర్వాతనే పరిశీలించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

హైదరాబాద్ జూన్ 20 ప్రభాతవార్త:

ఆంధ్ర అన్ని ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన తర్వాతనే అను మతులను పరిశీలించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం కాచిగూడలోని అభినందన గ్రాండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరివా హక ప్రాంత సహజ న్యాయ హక్కులు పరిరక్షించడంతో పాటు . విభజన చట్టం ప్రకారం, గత శతాబ్దంగా కోల్పోయిన నీటి అవకాశాలు, భౌగోళిక ప్రాంతాలకు పరిహారంగా జాతీయ హోదా ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అదే విధంగా పోలవరం 2500 టిఎంసిల కేటాయింపు కారణంగా కోల్పో తున్న గోదావరి నీటికీ పరిహారంగా అంగీకరించిన విధంగా ట్రిబునల్ తీర్పు ప్రకారం కృష్ణ ద్వారా నిష్పత్తి ప్రకారం 112 టీఎంసీలు సాగర్ ద్వారా అదనంగా రావలసిన 48 టీఎంసీల తెలంగాణ కేటాయింపులు ప్రాసెస్ పూర్తయిన తర్వాతనే కేటా యింపులు జరపాలని డిమాండ్ చేసారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం తన ప్రసంగంలో గోదావరిపై 1000, కృష్ణ పై 500 టీఎంసీల కేటాయింపు తర్వాత మిగతా దంతా మీరు తీసుకోపోవచ్చనే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం తెలియజేస్తూ ఆయన వైఖరి పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలపై సమగ్ర అవగాహనకు ప్రయత్నించనంతవరకు పాలకులు రాజీ పడటాలు, దోపిడీలకు గురికావడం జరుగుతూనే ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని గత శతాబ్దం నుండి ఉపయోగపడాల్సిన గోదావరి, కృష్ణ నదులకు అడుగ

ప్రసంగిస్తున్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

దుగునా అడ్డుకుంటున్న ఆంధ్ర పాలకులు గతంలోని 1956 కు ముందే అన్ని అనుమతులు, కేటాయింపులు వచ్చిన 9 ప్రాజెక్టు లను ఆనాడే రద్దు చేయించిన మోసం అనుభవంతో ఇప్పుడు కూడా కొనసాగిస్తామంటే కుదరదని ఆయన హెచ్చరించారు. సమైక్య రాష్ట్రంలో, ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు, నీటి పూర్తి వినియోగం లేకుండా చేసి ఈరోజు వరకు ప్రత్య క్షంగా, పరోక్షంగా అడ్డుకొని సముద్రంలోకి పోయే నీళ్లనే తీసు కుంటామనే మరో మోసపూరిత ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన సమయం అని ఆయన పేర్కొన్నారు. దక్షిణ గంగగా పేరు ఉన్న ఈ గంగను మాయ చేసి గోదావరిగా విజయవంతంగా మాయ చేసి ఆనవాళ్లను సైతం రూపుమాపిన మాయగల మాటలపై ప్రజలంతా అప్రమత్తం కావాల్సిందేనని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కోలా జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

తొలి తెలుగు జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణ

-హాస్య అవధాని శంకర నారాయణ

ప్రసంగిస్తున్న హాస్య3 అవధాని శంకర నారాయణ

చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త: 'మా కొద్దీ తెల్లదొర తన మూ ఓ దేవా గీతం' తో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ను గడగడ లాడించిన గరిమెళ్ళ సత్యనారాయణ తొలి తెలుగు జాతీయ కవి అని ప్రముఖ జర్నలిస్ట్ హాస్య అవధాని శంకర నారాయణ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా గరిమెళ్ళ సత్యనారాయణ యాది లో పేరిట సంస్మర ణ సమావేశం అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శంకర నారాయణ పాల్గొని మాట్లాడుతూ గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం లోని కుగ్రా మం లో పుట్టి తన గీతలు ద్వారా ప్రసిద్ధి పొందారని అన్నారు. నాటి పాలకులకు గరిమెళ్ళ రచించిన దేశభక్తి గీతల వల్ల తమ పై ప్రజలు తిరుగుబాటు చేస్తారన్న భయం కలిగి ఆయనకు జైలు శిక్ష వేశారని వివరించారు. పాటల వల్ల జైలుకు వెళ్లిన తొలి కవి గరిమెళ్ళ అని అన్నారు. గాంధీ కోరిక మేర దళితులపై వివక్షతకు వ్యతిరేకంగా పాటలు రాసి పాడి ప్రచారం చేసార న్నారు.జానపద త్యాగయ్యగా పేరు గడించిన గరిమెళ్ళ చివరి రోజుల్లో జర్నలిస్ట్ వృత్తిని ఎంచుకుని నిజాయితీ నిబద్ధత తో పని చేస్తూ నిరుపేద గా మరణించటం బాధాకరం అని శంకర నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై వంశీ రామరా జు. కథక్ కళాక్షేత్ర అధినేత నిర్వాహకుడు కథక్ అంజిబాబు, మూర్తి తదితరులు పాల్గొన్నారు

నార్సింగిలో డ్రైఫ్రైడేను నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పూల తొట్టీలలోని పాత నీటిని తొలగిస్తున్న దృశ్యం

నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో "డ్రైఫ్రైడే" కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది నిర్వ హించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్ర మాన్ని జరిపినట్లు సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా కమీ షనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభ మైందని, ప్రజలందరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. వరదనీరు, చెత్త నిలువ ఉంటే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. ఈ దోమలు ఎక్కువగా పూల తొట్టెలు, పాత టైర్లు, డ్రమ్ములు, రేకులు, వాడకుండా పెట్టిన కుండలలో ఉత్పత్తి అవుతాయని, అలాంటివి మన ఇంట్లో ఉంటే శుభ్రం చేసి పెట్టాలన్నారు. ఇళ్లు, ఇంటి పరిసరాలు, రోడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలోని చెత్త ను రోడ్లపై వేయవద్దని సూచించారు. ప్రతీ రోజు ఇళ్ల ముందుకు వచ్చే ఆటోల్లోనే చెత్తను వేసి పరిశుభ్రతను ప్రజలంతా కాపాడా లని కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు సాధికారిత దిశగా పయనించాలి

-జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్

శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త.

మహిళలు ఆర్థిక స్వావలంభన,సాధికారిత దిశగా పయనించా లని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తారానగర్ మహిళా భవన్‌లో జనశిక్షణ సంస్థాన్ రంగారెడ్డిజిల్లా ఆధ్వర్యంలో 40 మందిబ్యాచ్ మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సంస్థ డైరెక్టర్ రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. దైనందిన జీవితంలో కుటుం బానికి ఆధారంగా మహిళలు ఎంతగానో కష్టించి పనిచేస్తు న్నారని, మహిళలు వృత్తి విద్యాకోర్సులలో శిక్షణపొంది స్వయం ఉపాది పొందాలన్నారు. జనశిక్షణ సంస్థాన్ ద్వారా ఎందరో మహిళలకు వృత్తి విద్యాకోర్సులల్లో శిక్షణ ఇవ్వడం,వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న,వార్డు మెంబర్ కవిత ,ట్రైనింగ్ ఇనస్ట్రక్టర్ విజయలక్ష్మీ,మహిళలు పాల్గొన్నారు.

మాదిగల హక్కుల పరిరక్షణ మందకృష్ణతోనే సాధ్యం : సురేందర్

మందకృష్ణమాదిగను సత్కరిస్తున్న భెల్ ఎస్‌సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.సురేందర్, దేవేంద్రప్రసాద్ తదితరులు

శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

మాదిగల హక్కుల పరిరక్షణ యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగతోనే సాధ్యమవుతుం దని తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం భెల్ అధ్యక్షులు జి.సురేందర్ అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును పొందిన సందర్భంగా ఆయన నివాసంలో భెల్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు సురేందర్, తెలం గాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అద్యక్షులు దేవేంద్ర ప్రసాద్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న మాదిగ సామాజిక వర్గా నికి చెందిన ఉద్యోగస్తుల సమస్యలను మందకృష్ణ అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. మాది గల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మంద కృష్ణమాదిగ ప్రతిష్టాత్మ కమైన కేంద్రప్రభుత్వ పద్మశ్రీ అవార్డును అందుకోవడం గర్వకా రణమన్నారు. రాష్ట్రంలోని మాదిగల హక్కుల పరిరక్షణకు మంద కృష్ణ మాదిగ దిశనిర్దేశమే శిరోధార్యమన్నారు. కార్యక్ర మంలో భెల్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నూతన ఈఓకు సన్మానం

బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఈఓను సన్మానించిన మాజీ పాలక మండలి సభ్యులు

సంజీరెడ్డి నగ్,జూన్ 20 ప్రభాతవార్త: బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నూతన ఈఓగా పదవి బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిసి శాలువాతో సన్మానించిన మాజీ పాలక మండలి సభ్యులు ముచ్చెర్ల అంజనే యులు యాదవ్, సంతోష్, కూతురు నర్సింహా, గౌతమ్‌రెడ్డి, పుష్పలతలు పాల్గొని జూన్ 1న జరిగే అమ్మవారి కళ్యాణోత్సవం గురించి చర్చించుకున్నారు.

ప్రజలకు అందుబాటులోకి రానున్న వైభవ్‌నగర్ పార్కు

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త: వైభవ్‌నగర్ పార్కు త్వర లో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలసి ఆయన పా ర్కును సందర్శించి, అక్కడ పనుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పా ర్కు పనులు ఇప్పటికే తుది దశలో ఉన్నాయని, కొద్ది రోజుల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. మిగిలిన పనులను కూడా వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏయా మనీషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ దేవాలయంలో వార్షిక మహోత్సవాలు

శ్రీకట్టమైసమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త ఉరిటి వెంకట్రావు దంపతులు

శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ పీజేఆర్ స్టేడియం సమీపంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి 11 వ వార్షిక మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త, చైర్మన్ ఉరిటి వెంకట్రావు, వసుంధర దేవి సతీసమే తంగా అమ్మవారికి కుంకుమార్చనలు, యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి పంచామృత అభిషేకం, గణపతిపూజ, పుణ్యాహ వచనం,నవగ్రహ మండపారాధన,చండీ హావనము, కుంకుమార్చనలు జరిపారు. స్థానిక పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ఆయా కాలనీ వాసులు హజరై అమ్మవారిని దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఛైర్మన్ ఉరిటి వెంకట్రావు మాట్లాడుతూ.. పదకొండు ఏళ్ల నుంచి శ్రీక ట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని, అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూ జలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన సమారాధన కా ర్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల య కమిటి అధ్యక్షులు బండి సత్తయ్య ముదిరాజ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశాన వాటిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

నల్లవాగు శ్మశాన వాటికలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్

చార్మినార్,జూన్ 20 ప్రభాతవార్త :

పాతబస్తీ చాంద్రాయణగుట్ట నల్లవాగు హిందూ శ్మశాన వాటికలో ఐదు లక్షల,యాభై వేల రూపాయల నిధుల తో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్ కాంగ్రెస్ ఓబిసి సెల్ నగర ఉపా ధ్యక్షులు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఫెరోజ్,సాయినాథ్, సాయి

అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న

అడ్డగుట్టలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్

అడ్డగుట్ట,జూన్ 20 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం శాస్త్రీ నగర్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, చిత్తుశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ తివారి, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, మనోహర్, శ్రీనివాస్ గౌడ్, వడ్డెర ఎల్లయ్య, దాసరి శ్రీను, గణేష్, శ్రీరామ్ నాయక్, దేవయ్య, శివశంకర్, అయోధ్య, మోహన్, రమేశ్, బిక్షపతి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

డైనేజి సమస్యను త్వరగా పరిష్కరించాలి : సంతోష్ యాదవ్

మారేడ్‌పల్లి ఎరుకల బస్తీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్

అడ్డగుట్ట,జూన్ 20 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్ జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన మారేడ్‌పల్లి, ఎరుకల బస్తీలలో ఆయన పర్యటించి నప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిలో మురుగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారుల దృష్టికి తెచ్చారు.

ఎంబిసి చైర్మన్ జైపాల్‌ను కలిసిన అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు

జైపాల్‌ను అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న సభ్యులు

నిజాంపేట్, జూన్ 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం ఎంబీసీ చైర్మన్ జెరుపటి జైపాల్ ని కలిశారు. దీప్తి శ్రీనగర్ లోని ధర్మపురి క్షేత్రములో నేడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంబీసీ చైర్మన్ జెరుపటి జైపాల్ ని ముఖ్యఅతిథి విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. సానుకూలంగా స్పందించిన ఎంబీసీ చైర్మన్ జెరుపటి జైపాల్ తప్పకుండా వస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శరీరంలోని అన్ని భాగాలను బలోపేతం చేస్తుందని, యోగ చేయడం దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా, మెడిటేషన్ మాస్టర్ మాలతి, మెడిటేషన్ మాస్టర్ లింగారెడ్డి, మెడిటేషన్ మాస్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్య సేవలకు సహకారం : పద్మారావు గౌడ్

బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:

సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ నగర్ నివాసి మైత్రి చేతన్ కార్తీక్ అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అతని వైద్య చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాన్ని సితాఫల్‌మండీలోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని, సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలకు సితాఫల్‌మండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పద్మారావు గౌడ్ సూచించారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

బేగంపేట జూన్ 20,ప్రభాతవార్త

తన కోర్కె తీర్చాలంటూ మహిళను వేధిస్తున్న వ్యక్తిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ప్రాంతానికి చెందిన మహిళ(26) బంజారాహిల్స్‌లోని ఒక ప్రయివేటు బ్యాంకులో పనిచేసి 2023లో ఉద్యోగం మానేసింది. ఆ సమయంలో ఆమెకు ప్రయివేటు బ్యాంకు లో మేనేజర్ గా పనిచేస్తున్న పనీష్ (52) పరిచయమయ్యాడు. ఆమెను తన కూతురిలా భావిస్తున్నానంటూ చెప్పేవాడు. అవసరాలకు డబ్బు కూడా ఇచ్చేవాడు. 2024లో మహిళ హైటెక్ సిటీలోని మరో బ్యాంకులో పనిలో చేరింది. అయితే ఏప్రిల్ 2024 నుంచి పనీష్ ప్రవర్తనలో మార్పును ఆమె గమనించింది. ఆమెను వాట్సప్‌లో తాను ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వాలని లేకుంటే తన కోరిక తీర్చాలంటూ ఆమెను వేధించసాగాడు. అసభ్యకరంగా దూషిస్తూ వాట్సప్‌లో మెసేజ్‌లు పంపేవాడు. ఆమె పనిచేస్తున్న బ్యాంకుకు వెళ్లి అక్కడి సిబ్బందికి బాధితురాలి పట్ల చెడుగా ప్రచారం చేసాడు. దీంతో వారు ఆమెను పనిలోకి రావద్దంటూ చెప్పారు. దీంతో బాధితురాలు బేగంపేట పోలీసుస్టేషన్‌లో నిందితుడిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు శనివారం పనీష్‌పై కేసు నమోదు చేసారు.

విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

-తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షులు కపిలవాయి దిలీప్‌కుమార్
-టీఆర్ఎల్‌డీ ఆధ్వర్యంలో 23న నిరసన దీక్ష

ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త: విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షులు కపిలవాయి దిలీప్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కవాడిగూడలోని టీఆర్ఎల్‌డీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, దిగువ, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2009లో ఉచిత విద్యా హక్కు చట్టాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. ఆ చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు 25శాతం సీట్లు ఉచితంగా కేటాయించాలని అన్నారు. ఈ పథకం గుజరాత్, కేరళ, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలలో అమలవుతోంది కానీ, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని అమలుచేస్తే దాదాపు 9లక్షల మంది పేద విద్యార్థులు లబ్ధి పొందే అవకాశం ఉందని, పేద విద్యార్థులకు విద్యావకాశాన్ని కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 23న ఇందిరాపార్కు వద్ద నిరసన దీక్ష చేపడుతున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారిని ఈ నిరసన దీక్షకు ఆహ్వానిస్తున్నామని అన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేయటం వల్ల అనేక మంది రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, ఈ మోసాలను అరికట్టి, రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి వర్గంలో పర్సంటేజి తీసుకునే మంత్రులు ఉన్నారంటూ ఇటీవల

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్‌కుమార్

కొండా సురేఖ వ్యాఖ్యానించారని, పర్సంటేజి తీసుకునే మంత్రులు ఎవరున్నారో విచారించి, వారిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై త్వరలో గవర్నర్‌ను కూడా కలసి వినతిపత్రం అందచేస్తామని తెలిపారు. టీఆర్ఎల్‌డీ మహిళా అధ్యక్షురాలు కపిలవాయి ఇందిర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమరుల కుటుంబాలకు నేటి వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం అనేక మంది ఉద్యమకారులు తమ ఉద్యోగాలను, ఆస్థులను పోగొట్టుకుని, అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అటువంటి ఉద్యమకారులను, తెలంగాణ కళాకారులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. మన తెలంగాణ కళాకారులు ఎందరో ఉండగా ఆంధ్రా కళాకారులకే అవార్డులు ఇవ్వటం ఏం న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు, తెలంగాణ కళాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఆర్ఎల్‌డీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర సిద్ధార్థ, వైస్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గ్రేటర్ అధ్యక్షులు అజాద్ అహ్మద్, విశాల్ వంజారి, ముద్దం మల్లేష్, పర్యావరణ వేత్త రంగయ్య పాల్గొన్నారు.

కైసర్ నగర్‌పై ప్రత్యేక దృష్టి సారించాం : ఎమ్మెల్యే

ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, జూన్ 20, ప్రభాతవార్త

125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యను ఎమ్మెల్యేకి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, వివిధ విభాగాల అధికారులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, నవీన్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, నయీం, శ్రీనివాస్ యాదవ్, కిషోర్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా, మామి పాల్గొన్నారు

మూడు సార్లు గెలిచాడు, ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు

- నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి

చెరువు, కుంటలని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న హనుమంత్ రెడ్డి

జీడిమెట్ల, జూన్ 20, ప్రభాతవార్త

సూరారంలోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొందరు హనుమంత్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించుకోగా... శుక్రవారం కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అన్నారు. సర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువును కొందరు బిఆర్ఎస్ నాయకులు మట్టి పోసి, పూడ్చి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనీ పలు చెరువులను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని, ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు

ద్వారక్ దాస్ కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్

ద్వారక్‌దాస్ కాలనీలో ఫాగింగ్ తీరును పర్యవేక్షిస్తున్న జోనల్ కమీషనర్ రవికిరణ్,కార్పొరేటర్ మహేశ్వరి.

బేగంపేట జూన్ 20,ప్రభాతవార్త

దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని బేగంపేట డివిజన్ పరిధిలోని ద్వారక్‌దాస్ కాలనీలో శుక్రవారం ప్రారంభించారు. సికింద్రాబాద్ జోనల్ కమీషనర్ రవికిరణ్, బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నాలా పరివాహక ప్రాంతాల్లో ఈ ప్రత్యేక ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలియజేసారు. బేగంపేట డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీ ,బ్రాహ్మణవాడీ, అల్లంతోటబాయి, మయూరి మార్గ్, ద్వారక్‌దాస్ కాలనీ, చికోటీ గార్డెన్, ప్రకాశంనగర్, ప్రకాశం నగర్ ఎక్స్‌టెన్షన్‌లు కూకట్‌పల్లి నాలా పరివాహక బస్తీలుగా ఉన్నాయి. దీంతో పై బస్తీలలో దోమల మోత అధికంగా ఉంటుంది. ఈ విషయాన్ని కార్పొరేటర్ మహేశ్వరి జోనల్ కమీషనర్ రవికిరణ్ దృష్టికి తీసికెళ్లడంతో శుక్రవారం డివిజన్ పరిధిలోని ద్వారక్ దాస్ కాలనీ పార్కులో ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో నాలా పరివాహక బస్తీలలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ మహేశ్వరి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి, నాగురఘునాథ్, ప్రధాన కార్యదర్శి జి.నరేష్ ,పేపర్ శ్రీను తదితరులు ఉన్నారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

అత్తాపూర్ జూన్20,ప్రభాతవార్త :

ఓ యువకుడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... హైదర్ గుడా పరిధిలోని కేశవ నగర్ కాలనీ లో యువకుడు చంద్రశేఖర్ ఇంట్లో హాల్‌లో ఫ్యాన్ కు ఉరివేసుకొని బలవన్మణానికి పాల్పడ్డాడని పోలీసులు సమాచారం అందించడంతో ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహనికి ఉస్మానియకు తరలించినట్లు తెలిపారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు.

నిందితులకు రెండు రోజుల జైలు శిక్ష...

బేగంపేట జూన్ 20,ప్రభాతవార్త

ఇద్దరు యువకులు ఒక దుకణానికి సంబంధించిన నేమ్ బోర్డు చించిన కేసులో కళాసీగూడా కు చెందిన మామిడేల ప్రకాష్ ,గోల్కొండ అఖిల్ అనే ఇద్దరు యువకులు జ్యూయలరీ దుకాణానికి చెందిన నేమ్ బోర్డు చించి వేసారు. ఈ కేసులో న్యాయమూర్తి ఇద్దరికి 2 రోజుల జైలు శిక్షతో పాటు రూ 1000లు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. సీసీ పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు మహంకాళీ ఇన్స్పెక్టర్ పరుశురాం తెలియజేసారు.

సాదాసీదాగా కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశం

నూతన బ్రిగేడియర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్

కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, బ్రిగేడియర్ రాజీవ్, సీఈఓ మధుకర్ నాయక్,బోర్డు మెంబర్ బానుక నర్మద

కంటోన్మెంట్,జూన్ 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు నూతన అధ్యక్షుడు గా బ్రిగేడియర్ రాజీవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కంటోన్మెంట్ బోర్డు నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తానని బ్రిగేడియర్ రాజీవ్ పాలక మండలి సమావేశంలో ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్‌ల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. తిరుమలగిరి లేఖ్ అభివృద్ధికి ఎన్ఓసి ఇచ్చిన మాధిరిగానే బోయిన్‌పల్లి రామన్నకుంట చెరువు అధునీకరణకు ఎన్ఓసీ జారీ చేస్తే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయిస్తామని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 1 ఎంజీడీ అదనపు మంచినీటి నిల్వ సామర్థ్యానికి, 3 రిజర్వాయర్ల నిర్మాణంపై చర్చించారు. నివేదికను అందజేస్తే హెచ్ఎండిఏతో చర్చించి రిజర్వాయర్ల పరనులు చేయిస్తామన్నారు. భవన నిర్మాణాల్లో కొందరు నింబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తుంటే వారు నోటీసులు జారీ చేయడంతో కోర్టు ద్వారా స్టే తెచ్చుకొని నిర్మాణం పనులు సాగిస్తున్నారని, వాటిపై బోర్డు అడ్వకేట్ ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చూడాలన్నారు. మడ్‌పోర్డ్ ప్లే గ్రౌండ్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎన్ఓసి ఇస్తే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు తెచ్చి పనులు వేగవంతం చేయిస్తామన్నారు. వెటర్నరి ఆసుపత్రి నిర్మాణానికి బోర్డు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సూపరిండెంట్‌లు ఎం.దేవేందర్, రాజుకుమార్, హని, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఎన్టీఆర్ నగర్ గాంధీ నగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

స్థానికులతో కలిసి పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్బి కాలనీ, జూన్ 20, ప్రభాతవార్త

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, గాంధీ నగర్ కాలనీలలో డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్యనికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. గాంధీ నగర్ కాలనీ వద్ద డ్రైనేజీ పుడుకుపోయి నిండిపోవడంతో జి.ఎచ్.ఎం.సి ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీలోని డ్రైనేజ్ లైన్స్‌కు సంబంధించి అవసమైన బడ్జెట్‌ను ఎస్టిమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల పెండింగ్ ఉన్న సీసీ రోడ్లను కూడా నిర్మిస్తామని తెలియచేసారు. కాలనీలో పారిశుద్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్‌ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సి.హెచ్. భాస్కర్, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, మల్లేష్, సదానంద్ గౌడ్, నరసింహులు, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, ఖలీమ్, సంతోష్ బిరాదర్, రవీందర్, శ్రీను, కుమార్, సత్తిబాబు, మధులత, యస్మిన్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, సూపర్వైజర్ శివ, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యోగ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా

IN THE DEBT'S RECOVERY TRIBUNAL-II, 1st Floor, TRIVENI COMPLEX, ABIDS, AT:: HYDERABAD

T.A. No. 6 OF 2024

Between:
BANK OF MAHARASHTRA,
Safilguda Branch, Hyderabad, T.S.
Rep. by its Branch Manager
...Applicant Bank

AND
1. M/s. LGAS LABS PRIVATE LIMITED
Rep by its Director Sri. Bharath Kumar
Donkani Plot No. # 55, 2nd Floor,
Sy. No. #124, Opp. GVK BIO, Mallapur,
IDA Nacharam, TSIIC - IALA, Nacharam
Municipality, Uppal (M), Medchal District,
Telangana - 500076.
2. DONKANI BHARATH KUMAR,
S/o. DONKANI LAXMAN GOUD Aged 27
years, Occ:Business, Sex:Male, H.No.5-25,
M.P. PATEL GUDA, Near UPS School,
Ibrahimpatnam, Ranga Reddy- 501510,
Telangana State.
3. MOGHUDALA ASHOK GOUD
Aged 45 years, Occ: Business, Sex: Male,
H. No. 3-14-117/50, Vivekananda Colony,
Mansoorabad, L.B. Nagar,
Ranga Reddy- 500068, Telangana State.
4. KESHAV RAMULU, Aged 30 years,
Occ: Business, Sex: Male, H.No.12-11-171,
Brahmin Street, Warasiguda, Musheerabad,
Secunderabad - 500061,
Telangana State. ...Defendants

SUMMONS

Whereas, the applicant has instituted an application under Section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of a sum of **Rs.1,23,85,462/- (Rupees One Crore Twenty Three lakhs Eighty five thousand Four hundred and sixty two only)** together with current and future interest and other relief's. You are hereby required to show cause on **28-07-2025 at 10.30 a.m.** in the forenoon in person or by a pleader/ Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

Registrar
Debts Recovery Tribunal-II
Hyderabad

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA, 1ST FLOOR AT TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD

O.A.NO.170 OF 2025

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULE, 1993

Karnataka Bank Ltd.
Verses
Naresh Vallal and another

To
1. Naresh Vallal S/o Govind Vallal
H.No.5-15-128, West Marredpally, New SBH Colony, Secunderabad – 500 026.
2. Mrs. Susmitha Vallal, W/o Naresh Vallal
H.No.5-15-128, West Marredpally,
New SBH Colony, Secunderabad-500 026.

SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas the OA No.170 OF 2025 was listed before the Registrar on 10-06-2025.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.2,62,51,255.73 Rs.

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on **24-07-2025** at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

(BY ORDER OF HON'BLE REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD)
THE REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-II
**1ST FLOOR, TRI

ఘనంగా సరూర్‌నగర్ బొడ్రాయి పండుగ మూడవ వార్షికోత్సవాలు ప్రారంభం

బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న స్థానికులు

హుడా కాంప్లెక్స్, జూన్ 20, ప్రభాతవార్త: సరూర్ నగర్ బొడ్రాయి పండుగ మూడవ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 20,21,22 తేదీల్లో బొడ్రాయి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో, బోయినీ మహేందర్ యాదవ్, శంకర్ యాదవ్, బోడుపల్లి బాబన్న, అంజయ్య, సిల్వేరీ భిక్షపతి, గండు ధనం రెడ్డి, నర్సింహ, రవి గౌడ్, సాయి, దత్తు రామ్, ప్రమోద్ దుర్గయ్య గౌడ్, నర్సింగ్ గౌడ్, సుధాకర్ చారి, శ్రీనివాస్ రావు, నరేష్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ఫిర్జాదిగూడ కార్పొరేషన్‌లో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం : కమిషనర్

ఫిర్జాదిగూడ సాయి ఐశ్వర్యలో అక్రమ కట్టడాలను కూల్చి వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మేడిపల్లి , జూన్ 20 ప్రభాతవార్త ; పీర్జాదిగూడ కార్పొరేషన్ 3వ డివిజన్ లో సాయిశ్వర్య కాలనీ అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా మూడవ అంతస్తు నిర్మాణం చేస్తుండగా మున్సిపల్ కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర్ రావు ఆదేశాలతో టిపిఎస్ జే ప్రశాంతి మున్సిపల్ సిబ్బందితో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. కమిషనర్ త్రిల్లేశ్వరరావు మాట్లాడుతూ .. అక్రమ కట్టడాలు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అట్టి నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో టిపిఎస్ ప్రశాంతి ఫిర్జాదిగూడ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : డిప్యూటీ ఐఓఎస్ అస్ర

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ, చిత్రంలో డిప్యూటీ ఐఓఎస్ ఆశ్ర తదితరులు

మలక్ పేట ,జూన్ 20, ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని సైదాబాద్ మండలం డిప్యూటీ ఐఓఎస్ అస్ర పేర్కొన్నారు. మలక్ పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో మలక్ పేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ విద్యా బోధన లభిస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ మాట్లాడుతూ సుమారు 139 మంది విద్యార్థులు నూతనంగా ప్రభుత్వ పాఠశాలలో చేరాడం జరిగిందని వివరించారు. ఇంకా 100 మంది విద్యార్థులు పాఠశాలలో చేరే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

26 నుండి జూలై 4 వరకు వారాహిదేవి నవరాత్రులు

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త: ఆర్కే పురంలోని కుర్తాళ శ్రీసిద్ధేశ్వరపీఠ విభాగం ప్రత్యంగిరా దేవాలయంలో జూన్ 26 నుండి జూలై 4 వరకు వారాహిదేవి నవరాత్రులు నిర్వహిస్తున్నామని దేవాలయం సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రులకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం దేవాలయం ఆవరణలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం 6:30కి విశేష 18 రకముల ద్రవ్యాలతో అభిషేకము,అర్చనలు, హోమములు, ఉదయం 10:30కు మహిళలచే కుంకుమార్చన, సాయంత్రం 6గంటలకి పారాయణలు, అర్చనలు, రాత్రి 7:30కు మహానక్షత్ర హారతుల సేవ జరుగుతుందని తెలిపారు. పీఠాధిపతులు జగద్గురువులు శ్రీసిద్ధేశ్వరానందభారతి మహాస్వామి వారి ఆశీస్సులతో, పీఠం ఉత్తరాధికారి శ్రీదత్తతేశ్వరానంద భారతిస్వామి వారి సమక్షంలో జరుగు ఈ నవరాత్రుల కార్యక్రమాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విటల్‌శర్మ, మధుసూధన్‌రావు, సువర్ణలత, అరు ణ, విజయలక్ష్మి, హేమ, వెంకటరమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సాయిబాబా 36వ పాలరాతి విగ్రహ ప్రతిష్ఠాపన

ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త: శ్రీషిరిడీసాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుక్‌నగర్ శ్రీషిరిడీ సాయిబాబావారి 36వ పాలరాతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈనెల 22వ తేదీ ఆదివారం శ్రీషిరిడీ సాయిబాబావారి పాలరాతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా పంచామృతములు, ఆవు పాలతో ప్రత్యేక అభిషేకములు, బాబావారికి వివిధ పూలతో ప్రత్యేక సహస్ర నామార్చన, ఉదయం నుంచి రాత్రి వరకు ఓంసాయి శ్రీసాయి జయజయసాయి అఖండ సాయినామము, శ్రీసాయి సచ్చరిత్ర పారాయణము, శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణము తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరై బాబా కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. మహోత్సవంలోభక్తులకు అన్నప్రసాదము అందజేస్తామన్నారు.

సంకల్ప సభను విజయవంతం చేయాలి : ఎంపి ఈటల

మన్సూరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త: మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు గా ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 22 వ తేదీ ఆదివారం సంకల్ప సభ ను నియోజకవర్గ ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. మన్సూరాబాద్ రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మరియు జూన్ 22న సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్ వేదికగా వికసిత్ భారత్ సంకల్ప సభను విజయవంతం చేయడం లో బీజేపీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, భారతాన్ని వికసిత దేశంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా హైద్రా పేరుతో నగర ప్రజలకు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తే తాము ముందుండి పోరాటం చేశామని తెలిపారు. ఎల్బీ నగర్ ప్రజల ఆదరణ ను తాను ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు రంగా నరసింహ గుప్తా, బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల

నరేంద్ర మోడీ నాయకత్వంలో సుపరిపాలన

ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త: భారతదేశ అభివృద్ధి ధ్యేయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో సుపరిపాలన కొనసాగుతోందని రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పేర్కొన్నారు. 11 ఏళ్ల ప్రధాని నరేంద్రమోదీ పాలన పూర్తయిన సందర్భంగా చైతన్యపురి డివిజన్లో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎస్సీమోర్చా కన్వీనర్ పెరిక కృష్ణప్రకాష్, జిల్లా ఎస్సీమోర్చ ఉపాధ్యక్షులు నల్లల సత్యం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గత 11 సంవత్సరాలుగా మోడీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. వికసిత్‌భారత్, అమృతకాలం, పేదల సంక్షేమ సేవా, అభివృద్ధి, దౌత్యరంగాలలో సాధించిన ఘన విజయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. దశాబ్దాల క్రితం నాటి రామమందిర నిర్మాణం, సిఏఏ, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, మహిళ రిజర్వేషన్ బిల్, రక్షణశక్తి, ఆపరేషన్ సిందూర్ ఇలా 11 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోర్రీగల శ్రీకాంత్, ఎస్సీమోర్చ కార్యదర్శి పురుషోత్తం, శ్యామల, కార్పొటేటర్ రంగ నర్సింహగుప్త, రుద్రారపు శంకర్, బత్తుల సుమన్‌గౌడ్, నవీన్‌యాదవ్, పర్ల శివ, అమూల్యరెడ్డి, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న శ్రీధర్,కృష్ణప్రకాష్,

ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

తుర్కయంజాల్, జూన్ 20, ప్రభాతవార్త : ప్రతిరోజు ఒక చర్య మార్పు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని రాగన్నగూడ చలసాని కళ్యాణ మండపంలో శుక్రవారం మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంప్ ప్రభుత్వం ఆరోగ్య శాఖ సిబ్బంది చే ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిత్యం ప్రజల తో మమేకమై విధులు నిర్వహిస్తూ స్వచ్ఛ తుర్కయాంజల్ కోసం పాటుపడుతున్న సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని శానిటేషన్ మాస్కులు గ్లౌసులు ధరించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ భీమ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, రేవెల్లి యాదగిరి, బాబయ్య, మున్సిపాలిటీ సిబ్బంది శ్రీనివాస్, వినయ్, ప్రశాంత్ గౌడ్, ప్రవీణ్, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ శృతి, శిరీష, అంజిత్, లక్ష్మీనారాయణ,సూపర్వైజర్ నరసింహ, పద్మ, స్వప్న, సాగర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా తీగల రంజిత్‌రెడ్డి ద్వాదశ దినకర్మ

ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తీగల జనార్ధన్‌రెడ్డి: చిత్రంలో రంజిత్‌రెడ్డి తండ్రి తీగల సుభాష్‌రెడ్డి ఉన్నారు.

సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ మాజీ ఎంపిటిసి తీగల రంజిత్‌రెడ్డి ద్వాదశ దినకర్మ శుక్రవారం ఘనంగా జరిగింది. రంజిత్‌రెడ్డి తండ్రి భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్, మీర్‌పేట్ గ్రామ పెద్దలు తీగల సుభాష్‌రెడ్డి, సోదరుడు, మలక్‌పేట్ అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తీగల అజిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాగోల్‌లోని పిబిఆర్ కన్వెన్షన్‌లో ద్వాదశదినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీ మేయర్, మాజీ హుడా చైర్మన్ తీగల కృష్ణారెడ్డి, తీగల జనార్ధన్‌రెడ్డి, పలువురు తీగల కుటుంబీకులు, మీర్‌పేట్‌కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన పలువురు ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరై రంజిత్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, గిరి ముదిరాజ్, బొల్లపల్లి కుమార్, ఎదుల్ల ప్రతాప్‌రెడ్డి, జెల్ల రమేష్‌గౌడ్, బద్దం రాముగౌడ్, సిరిగని సాయి తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్‌ను వెనుక నుండి ఢీ కొట్టిన బైక్ . ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

హయత్ నగర్, జూన్ 20 ప్రభాతవార్త : మరమ్మతులతో రోడ్డు మీద నిలిచిపోయిన టిప్పర్ ను వెనుకనుండి బైక్ ఢీకొన్న సంఘటనలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి చెందాడు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... తొర్రుర్ లో నివాసముండే మాన్ సింగ్ యాదాద్రి భువనగిరి ట్రాఫిక్ విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి అతను తన విధులు ముగించుకుని పల్సర్ బైక్ పై ఇంటికి తిరిగి వస్తుండగా.... ఔటర్ సర్వీస్ రోడ్డులో పసుమాముల సమీపంలో రాత్రి 7.30 గంటలకు ఎయిర్ లాక్ కారణంగా మరమ్మాతులకు గురై ఎలాంటి ఇండికేషన్ లేకుండా రోడ్డుమీద నిలిచిన టిప్పర్ లారీ ని వెనుక నుండి ఢీ కొట్టాడు. ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయం కావడంతో మాన్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో మృతి చెందిన మాన్ సింగ్ (ఫైల్ ఫోటో).

ఎల్‌బి స్టేడియానికి తరలిన మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి నేతలు

యోగాభ్యాసం చేస్తున్న మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతిచారి

సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త: నగరంలోని ఎల్‌బి స్టేడియంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్ నుండి పలువురు బిజెపి మాజీ కార్పొరేటర్లు, నాయకులు తరలివెళ్ళారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతిచారి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ద్యాసాని తిరుపతిరెడ్డి, చెవ్వ శ్రవణ్‌కుమార్, రాత్లావత్ నీలా రవినాయక్, ఇంద్రావత్ రవినాయక్‌లతో పాటు పలువురు తరలివెళ్ళి ఎల్‌బి స్టేడియంలో యోగా చేశారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అత్తాపూర్ జూన్20,ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోని జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని బన్సీ లాల్ నగర్ లో పలు ఇండ్లలో నిల్వ ఉంచిన నీటిని తొలగించారు. ఇంటి పరిసరాలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని వాటి వల్ల వ్యాధులు సోకే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు అధికారులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి మోడీ మంత్రం:సామ రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త: దేశ అభివృద్ధి ప్రధాని మోడీ మంత్రమని రంగారెడ్డి జిల్లా బిజెపి భాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి కొత్తపేట డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోకేంద్ర ప్రబుత్వం తీసుకువచ్చిన పథకాలు, ఆపరేషన్ సిందూర్, భారతదేశం నాలుగవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ, రోడ్లు జాతీయ రహదారులు, రైల్వేలైన్ నిర్మించడం జరిగిందన్నారు. ఆదివారం వికసిత్ భారత్ 2047, మల్కాజ్గిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంపీరియల్ గార్డెన్ సికింద్రాబాద్‌లో నిర్వహిస్తున్న సంకల్ప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, కో కన్వీనర్ జిల్లా నాయకురాలు శ్యామల, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, ఒగ్గుల సత్యనారాయణ, వజీర్ కుమార్, ఉపేందర్‌సింగ్, సంగ్రామ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాధవనగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాధవనగర్‌లో రూ.15.75లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవనగర్ కాలనీ అధ్యక్షుడు బిందు శ్రీను, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జానకి ఎన్‌క్లేవ్‌లో పార్కు అభివృద్ధి పనులు ప్రారంభం

పార్కు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జానకి ఎన్‌క్లేవ్‌లో పార్కు అభివృద్ధి పనులను కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రూ.11లక్షలతో పార్కులో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుబిడి మేనేజర్ శ్రీనివాసచారి, కాలనీ అధ్యక్షుడు బి.జీవన్, వెంకటయ్య, మల్లిఖార్జున్, చంద్రశేఖర్, జూలూరి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఈశ్వరయ్య, మురళీధర్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ చలో రాజ్ భవన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న షేక్ మహమూద్

సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: కగార్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో నెల 23వ తేదీన నిర్వహించే చలో రాజ్ భవన్ కార్యక్రమం వాల్ పోస్టర్‌ను సింగరేణి కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైద్రాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కగార్‌ను చేపట్టిందని, ఇకనైనా మారణకాండకు స్వస్తి పలికి మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దశరథ్ నాయక్, చింటు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆషాడమాస బోనాల ఉత్సవాలకు అధిక నిధులు మంజూరు చేయాలి

మల్కాజిగిరి జూన్20,ప్రభాతవార్త :

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖని రాష్ట్ర సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గనికి ఆషాడమాస బోనాల పండుగకు అధిక నిధులు కేటాయించాలని, నూతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని పెద్ద దేవాలయాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే దేవాలయాల్లో రంగము పోతురాజుల వీరంగం చేసి దేవాలయాలకు అధిక నిధులు ఇచ్చే విధంగా కృషి చేయాలని .మంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు. అందుకుగాను మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

న-కొత్తపల్లి జైపాల్ రెడ్డి

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిస్తున్న జైపాల్ రెడ్డి.

హయత్ నగర్, జూన్ 20 ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని పెద్దఅంబర్పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. పసుమాములలోని ప్రాథమిక పాఠశాలలో ఆయన శుక్రవారం సొంత ఖర్చులతో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలకు పెయింటింగ్ కూడా వేయించాలని కోరారు. స్పందించిన జైపాల్ రెడ్డి సమస్యలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్, డీఈవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీని ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చర్లపల్లి శంకరయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సర్పల్లి నర్సింగరావు, మాజీ కౌన్సిలర్ పాడి జంగయ్య, నాయకులు బక్కి యాదయ్య గౌడ్, పర్వత్ శ్రీనివాస్ రెడ్డి, చిట్టి రాజు గౌడ్, సంఘీ బిక్షపతి, కాటం భాస్కర్ గౌడ్, కొత్తపల్లి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప సభ విజయవంతం చేయాలి

వనస్థలిపురం. జూన్.20 .ప్రభాతవార్త

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన వికసిత్ భారత్ 2047 కార్యక్రమ కార్యాచరణ కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్